

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 207 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం, 27, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ప్రఖ్యాత సేవలకు.. ప్రతిరూపం!

## పేద ప్రజలకు పెద్దదిక్కు

ఆదర్శ సేవలకు ఆత్మీయ మూర్తి
వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
సేవల్లో 100 శాతం నీతి కలదు
అధికార పదవికి ఆదర్శరూపం
సత్య తన నామకరణం సాహసం తన ప్రతిరూపం
పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు
యదార్థతకు మారు పేరు ప్రజా సేవకు ప్రతిరూపం
బడుగుల జీవితాలకు బాసటగా నిలుస్తున్న వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
కలెక్టర్ పదవిలో కని విని ఎరగని సేవలందిస్తున్నారు
మహానగర అభివృద్ధికి మాతృమూర్తి
"ఆదర్శం" తన సొంతం "అభివృద్ధి" తన లక్ష్యం
బడి పిల్లల బతుకులు బాగుపరచడం వరంగల్ చరిత్రలో ప్రత్యేకం
జిల్లా కలెక్టర్గా ఎంత శ్రమించినా ప్రత్యేకతను కోరుకోని ఉన్నతాధికారి
డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజా ప్రయోజనార్థం సేవ చేయగల అధికారులు చాలా అరుదుగా ఉంటారని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు.వరంగల్ జిల్లాకు దక్కిన ఆణిముత్యం లాంటి మహిళ అధికారి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన పనితనంలో తన సేవా విధానాల్లో తను ఎంచుకున్న లక్ష్యాలను సాధించడం కొరకు ఏమాత్రం వెనకాడకుండా ప్రజాసేవ పట్ల అధికార వ్యవస్థ పట్ల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడం పట్ల దూసుకుపోతున్న విధానం అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తున్నట్లుగా ఉందని తన అభిమానాన్ని తెలిపారు.రెవెన్యూ శాఖలో ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తున్న అధికారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సందర్భంలో సంబంధిత అధికారులను పరుగులు పెట్టిస్తూ సమస్యల పరిష్కార మార్గాలను చూపిస్తుండడమే కాకుండా వరంగల్ జిల్లా పరిధిలోని రెవెన్యూ కార్యాలయాల మార్కును ప్రజలపై చూపించే విధంగా తీవ్రంగా శ్రమిస్తున్నారని అభినందించారు.రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తూ రైతుల సమస్యలను సకాలంలో తీర్చడం కోసం సర్వ ప్రయత్నాలు చేస్తూ తన జిల్లా పరిధిలో గల అధికార హక్కులను రైతులకు ఎంతగా మేలు చేయగలవో వాటన్నింటినీ చేసి చూపిస్తుండడం ఆనందదాయకమన్నారు.పేద ప్రజలు అంటే ఆమడ దూరాన ఉంటున్న ఉన్నత అధికారులు రాష్ట్రవ్యాప్తంగా లెక్కలేనంత మందిని చూస్తుండగా సమయపాలన

- మిగతా 2లో..





# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి
ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

2



# డ్రగ్స్ రహిత తెలంగాణ మా లక్ష్యం

డ్రగ్స్‌పై పోరాటంలో ఈగిల్ ఫోర్స్ కృషి అసామాన్యం
డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలి
ఈగిల్ ఫోర్స్ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భట్టి




7

# అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు రాజీనామా !

7

# ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై కన్నేయాలి

ఫీజు రియంబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించాల్సిందే
కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి



7



# తెలంగాణకు భారీ వర్షసూచన

అరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్): తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. జూన్ 27వ తేదీ నుంచి జులై 2వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు రోజుల్లో హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు సంభవిస్తాయని తెలిపింది. గంటకు 40?50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి, రంగారెడ్డి, మేడ్చల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ప్రఖ్యాత సేవలకు ప్రతిరూపం














మొదటి పేజీ తరువాయి

లేకుండా ప్రతి చోట పేదల మధ్య సేవలందిస్తూ పేదల సేవల కొరకు పరితపిస్తూ ఏలాంటి వ్యక్తిగత కీర్తి ప్రతిష్టలు ఆశించకుండా సాధ్యా ఆసాధ్యాలను మించి ప్రజలకు సేవ చేయడమే మనకు లభించే కీర్తి ప్రతిష్టలుగా భావిస్తూ ఒక మహిళా ఉన్నత అధికారిగా తన శక్తిని మొత్తం రంగరించి అల్పులకు సామాన్యులకు కడుపేదలకు సేవలు అందించడం కోసం కఠోరంగా శ్రమిస్తున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేదల పాలిట మాతృమూర్తిగా భావించుకుంటున్న ప్రజల అభిమానాన్ని గమనిస్తుంటే పేద ప్రజలు జిల్లా కలెక్టర్ సేవలను అత్యున్నత స్థాయిలో పొందుకో గలుగుతుండడం గమనార్హం అన్నారు.

### పారదర్శక సేవలకు ప్రతిరూపం..

నేటి దినాల్లో ప్రభుత్వ కార్యాలయాలు పారదర్శకంగా పనిచేయడం కొరకు అధికారులంతా కలిసి తీవ్రంగా ప్రయత్నిస్తున్న ప్రతి సందర్భంలో ఎన్నో రకాల అభియోగాలను ఎదుర్కోవాల్సి వస్తుండగా ప్రభుత్వ కార్యాలయాల నుండి ప్రజలు ఆశిస్తున్న సేవలకు మించి ప్రజా అభిస్టానం మేరకు సేవలందించడం కోసం పరితపిస్తున్న జిల్లా కలెక్టర్ వరంగల్ జిల్లాలో దీర్ఘకాలికంగా పేరుకుపోతున్న సమస్యలకు పరిష్కార మార్గాలను చూపిస్తూ నిరూపితం కానటువంటి సేవలను ఆదర్శవంతంగా పారదర్శకంగా చేసి చూపిస్తూ తన పనితనంలో తన సేవా విధానంలో ఎంత గొప్ప లక్ష్యాలు దాగి ఉన్నాయో ప్రజలకే కాకుండా ప్రజా ప్రతినిధులకు మేధావులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహచర జిల్లా కలెక్టర్లకు వరంగల్ జిల్లాలో తను ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్నట్లుగా ప్రత్యేకమైన గుర్తింపును సాధిస్తుండటమే కాకుండా తన పనితనం పట్ల ప్రతి ఒక్కరు ఉన్నతంగా సంతృప్తి పడే విధంగా తన పనితనాన్ని తన విధుల్లో కనపరుస్తుండడం ఎక్కడలేని ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.చాలా చోట్ల పేద ప్రజలకు సేవ చేయడం ఉన్నత అధికారులు నామూషిగా ఫీల్ అవుతూ,నిరుత్సాహాన్ని ప్రదర్శిస్తుండటమే కాకుండా చాలా చోట్ల,లెక్కలేనన్ని ఆస్తులు సంపాదించుకుంటున్నారని వాటన్నిటితోపాటు రాజకీయ నాయకులకు మాత్రమే అనుగుణమైన సేవలు చేస్తూ పేద ప్రజల సేవలను పూర్తిస్థాయిలో మర్చిపోతూ కలెక్టర్ కార్యాలయాలను ప్రజా ప్రతినిధుల అనుకూలమైన పనుల కోసం సహకరిస్తున్నట్లుగా ప్రజలంతా భావిస్తున్న సందర్భంలో ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయాలనే దృఢ సంకల్పాన్ని మనసులో పెట్టుకొని ప్రతిరోజు నూతనమైన పందాలో ప్రజలకు సేవ చేస్తూ ప్రజా ఆనందాన్ని కడుపేదల ఆనందాన్ని నిరుపేదలు పొందుతున్న సమస్యల పరిష్కార ఆనందాలను తన ఆనందంగా భావిస్తూ తన సంతోషంగా భావిస్తూ ప్రజా కార్యక్రమాలలో గాని ప్రజాసేవలో గాని ప్రజా సంక్షేమల్లో గాని నిరుపేదలకు సేవలు అందించడంలో గాని తనదైన శైలిలో ప్రత్యేకముద్రను వేసుకోవడం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఇంచుమించు ప్రజాసేవ కలెక్టర్ కార్యాలయంగా మార్పు చెందినంత దిశగా ప్రజల తరపున పేదల తరపున కడు పేదల తరపున జిల్లా కలెక్టర్ స్థాయిలో నిలబడడం ప్రజలకు ఎక్కడలేని బలాన్ని ఎక్కడ లేని ధైర్యాన్ని ఎక్కడలేని ఆనందాన్ని కలిగిస్తుందని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ చేస్తున్న సేవల పట్ల ప్రజల మనోభావాలు ఎప్పటికప్పుడు మరింతగా బలపడుతున్నాయంటే జిల్లా కలెక్టర్ చేస్తున్న సేవల పట్ల ప్రజలు చాలా సందర్భాల్లో సంతృప్తిని పొందుకుంటున్నారని ప్రజా విశ్వాసాన్ని బలపరచడం కోసం పనిచేసే అత్యున్నతమైన సేవకురాలుగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారన్నది మాత్రం కలెక్టర్ సేవల పట్ల ప్రజలకు వ్యక్తపరుస్తున్న స్వచ్ఛమైన అనుభూతే స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.ప్రజా నమ్మకాన్ని ప్రజా విశ్వాసాన్ని బలపరచడం కోసం మాత్రమే సేవలందించాలనే ఏకీకృత లక్ష్యాన్ని పెట్టుకున్న జిల్లా కలెక్టర్ ఆ దిశగా చేస్తున్న ప్రతి సేవలో తన ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తున్న తీరు నా భూతో నా భవిష్యత్తు లాగా కనిపిస్తుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదన్నారు.తనతో పాటు తన సిబ్బంది తన రెవెన్యూ కార్యాలయాల శాఖలు ఎప్పటికప్పుడు ప్రజాసేవ పట్ల నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయడం కోసం జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న ప్రతి రెవెన్యూ శాఖకు ప్రతి అనుబంధ శాఖలోని అధికారులకు ఎప్పటికప్పుడు విలువైన సూచనలను అందించడం కోసం ప్రత్యేకమైన సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కాలానుకూలం కాని పరిస్థితిలో సాంకేతిక పద్ధతిలో సూచనలు చేస్తూ అధికారులు ప్రత్యక్షంగా ఆదర్శవంతంగా నిలబడాలని కలెక్టర్ పడుతున్న శ్రమ వృధా కాలేకపోతుందన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసేవలను ప్రభుత్వ కార్యాలయాలను పరిష్టపరుస్తూ పారదర్శకంగా నడిపిస్తున్న కలెక్టర్లలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేకంగా నిలిచిపోతున్నారన్నది మాత్రం ప్రజా విశ్వాసాన్ని బట్టి తెలియజేయక తప్పడం లేదన్నారు.జిల్లా కలెక్టర్ల స్థాయిలో ఇతర కలెక్టర్లు చేస్తున్న సేవల పట్ల ప్రత్యేకమైన అవగాహన పెంచుకుంటూ ప్రతిరోజు నూతనమైన కార్యక్రమాలతో జిల్లా కలెక్టర్ స్థాయిపనుల్లో పోటీ తత్వాన్ని పెంచబడే విధంగా ముందుకు సాగుతున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సేవలు దినదినం మరింతగా బలపరచబడుతున్నాయని ప్రజా సంఘాలు,కార్మిక సంఘాల విశ్వాసం ప్రత్యేకించి తెలియజేస్తుందన్నారు.

### బడి "పిల్లల" బతుకులు బాగుపరుస్తున్నారు..

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులు మూసివేయబడుతున్నాయని పేద బిడ్డలు నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఆటంకాలు సృష్టించబడుతున్నాయని భావిస్తున్న తరుణంలోనే తన శక్తినంత రంగరించుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థి బిడ్డలకు ఏ విధంగా సహాయ సహకారాలు అందించాలో ప్రత్యేకమైన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటూ ప్రభుత్వం తరఫున వస్తున్నటువంటి విద్యా ఫలాలను,అభివృద్ధి ఫలాలను పేద విద్యార్థులకు అందిస్తూనే పరోక్షంగా తన వ్యక్తిగత సహాయ సహకారాలను నిరుపేద పాఠశాలలకు తోడ్పాటు అందించే విధంగా తీవ్రంగా కృషి చేస్తూ ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న పేద బిడ్డలకు మాతృమూర్తి వలె ధైర్యాన్ని నింపుతుండడం గమనిస్తుంటే ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థి బిడ్డలకు పూర్తిస్థాయిలో విద్యను అందించడం కోసం తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తుండడమే కాకుండా విద్యాపరంగా విద్యార్థులు సాధిస్తున్న అభివృద్ధి ఫలితాలను జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తుండడమే కాకుండా ప్రభుత్వ విద్యా బలోపేతానికి తీవ్రమైన కృషి చేస్తున్నారన్నది మాత్రం విశ్వాసంతో కూడిన నిజమన్నారు.వరంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఏ స్థాయిలో కష్టపడుతున్నారో ఇంచుమించు వరంగల్ జిల్లా అభివృద్ధి కొరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారథ అంతే స్థాయిలో కష్టపడుతూ ప్రజలను మెప్పిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ కళాశాలలకు మౌలిక వసతుల ఏర్పాటు కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తూ ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని భవనాలకు నిధులు మంజూరు చేసి తన ప్రత్యేకతను చాటుకున్నారని అభినందించారు.వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడిచే విధంగా దోహదపడుతుండడమే కాకుండా ప్రైవేట్ కళాశాలల ఫీజుల దోపిడి పై ప్రైవేటు వైద్యశాలల ఫీజుల దోపిడి పై ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతూ పేద ప్రజల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎలాంటి అభ్యంతరాలు సంభవించకుండా ప్రైవేటు వ్యవస్థ రంగాన్ని కూడా ప్రత్యేకమైన క్రమ పద్ధతిలో నడపబడే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ విద్యాశాఖ వ్యవస్థనే కాకుండా వైద్య శాఖను క్రమశిక్షణ పద్ధతిలో ముందుకు నడిపించడానికి తీవ్రంగా శ్రమ పడుతున్నారని అభినందించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మహాత్మా గాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కడలేని గుర్తింపు ఉందని నిరుపేదలు వైద్య సేవలు పొందుకునే ఎంజీఎం ప్రభుత్వ వైద్యశాఖకు వైద్య భద్రతను కల్పించుట కొరకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు.మౌలిక వసతుల లోటులో వైద్య సదుపాయాలు సకాలంలో అందక మసకబారిన సేవలతో బాధపడుతున్న పేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఎంజీఎం వైద్యశాలకు కావలసిన నిధులను మంజూరు చేస్తూ వైద్య సేవలను బలోపేతం చేయడానికి ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తున్నారని వివరించారు.వాటితోపాటు రెవెన్యూ పరంగా రైతులు గాని పేదలు గాని ఉన్నత స్థాయిలో ఇబ్బందులను ఎదుర్కోకుండా ప్రజావాణి కార్యక్రమాల్లో వస్తున్నటువంటి ప్రజా వినితుల పట్ల ప్రత్యేకమైన దృష్టి పెట్టి ప్రజాసంస్థల పరిష్కారాలను సకాలంలో చేసిచూపిస్తున్నారని అన్నారు.ప్రజల మనోభావాలను బాధ్యతగా స్వీకరిస్తూ ప్రజల కొరకు సేవలందించడం అనేది ఉన్నతమైన భావాలు కలిగిన ఉన్నత అధికారులకు మాత్రమే సాధ్యపడుతుందని అలాంటి ఉన్నతమైన భావాలు కలిగిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేదల పెన్నిధిగా కడు పేదలకు అండగా నిలుస్తున్న ఉన్నతాధికారిగా నిత్యం ప్రజా సేవలో అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో నిమగ్నురాలై ముందుకు సాగుతున్న తీరు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత వర్గాలను ఉన్నత అధికారులను ఆశ్చర్యాలకు గురిచేస్తుందన్నారు.నిరంతరం ప్రజల కొరకు సేవలందిస్తూ, కష్టాన్ని నమ్ముకుని పనిచేసే కలెక్టర్లు ఎంతటి కీర్తి ప్రతిష్టలు పొందుకోగలరో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రత్యేకమైన ఆదర్శంగా తీసుకోగలమని గర్వంగా తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉంటున్నటువంటి సీనియర్ ఐఏఎస్ అధికారులు అభినందించే విధంగా తను నియమించుకున్న ప్రత్యేక సేవ మార్గాలను క్రమం తప్పకుండా పేదలకు అందిస్తూ పేదల పక్షాన నిలబడుతున్న జిల్లా కలెక్టర్ కు వరంగల్ జిల్లా ప్రజలు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నారని వివరించారు.ప్రజా సేవ కోసం ఉన్నతమైన సేవా మార్గాలను ఎంచుకుంటున్న అధికారుల పట్ల ప్రజలు రైతులు విద్యార్థులు ప్రజాసంఘాలు,కార్మిక సంఘాలు ఎంతటి గౌరవాన్ని కనపరుస్తారో అలాంటి పరిస్థితులను చూసి రాజకీయ నాయకులు కూడా ప్రత్యేకించి అభినందించే పరిస్థితులు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ సేవలు వరంగల్ జిల్లా ప్రజలకు ఎంతటి ప్రాముఖ్యతను ఎంతటి ప్రాధాన్యతను ఎంతటి ప్రత్యేకతను సంతరించి పెట్టే విధంగా తోడ్పాటును, సహకారాన్ని అందిస్తున్నాయో ప్రజలతోపాటు ప్రజానాయకులతో పాటు ఇతర ప్రభుత్వ అధికారులతో పాటు మనం కూడా అతి దగ్గరగా వీక్షిస్తూ ఆనంద భరితంగా అనుభూతిని పొందడం జిల్లా కలెక్టర్ పనితనానికి ప్రత్యేకించి సలాం కొట్టాల్సిన అవసరం ఉందని జ్ఞాపకం చేశారు.

# రూ.1.28 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం





### 58వ డివిజన్‌లో ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన

**వడ్డేపల్లి, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ 58వ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ సౌత్, శ్రీనగర్ కాలనీ నార్త్, కేయూ కాలనీ, రాఘవేంద్ర నగర్ ఫేజ్-2, వెంకటేశ్వర టెంపుల్ పరిసరాలు, శ్యామల దుర్గాదాస్ కాలనీల్లో సుమారు రూ. 1.28 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, పారిశుద్ధ్య వాతావరణం కల్పించేందుకు ప్రతి కాలనీలో అవసరమైన రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని దాదాపు అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలను గుర్తించి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి అనేది మాటల్లో కాకుండా ప్రతి కాలనీలో కనిపించేలా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పారదర్శక పాలన, జవాబుదారీతనం, వేగవంతమైన అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రత్యేకత అని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, అధికారులు నిర్దేశిత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, అధికారులు, ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది, కాలనీవాసులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**హనుమకొండ, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 2కే రన్ అవగాహన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రజలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలనలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కుటుంబ సభ్యులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్లినికల్ డేటాతో ఊపిరితిత్తుల వ్యాధుల గుర్తింపుపై పరిశోధనకు సిరికొండ శ్వేత కు డాక్టరేట్




**కేయూ క్యాంపస్, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పరిశోధకురాలు సిరికొండ శ్వేతకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రకటించింది "మెషిన్ లెర్నింగ్ అప్రోచ్ టు డిటెక్ట్ అండ్ కేటగరైజ్ లంగ్ డిసీజెస్ ఫ్రమ్ క్లినికల్ డేటా "అనే అంశంపై ఆమె సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథాన్ని పరిశీలించిన అనంతరం డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె. రాజేందర్ వెల్లడించారు. కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్. రమణ పర్యవేక్షణలో సిరికొండ శ్వేత తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. క్లినికల్ డేటా ఆధారంగా మెషిన్ లెర్నింగ్ సాంకేతికతను ఉపయోగించి ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించడం, వర్గీకరించడం వంటి అంశాలపై చేసిన ఈ పరిశోధన వైద్యరంగంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వినియోగానికి ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## పరకాల నూతన ఎస్సై రఘుపతికి ఘన సన్మానం




**పరకాల 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

పరకాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా బాధ్యతలు స్వీకరించిన రఘుపతి ని వెల్లంపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సింగాడి రాంగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘుపతి కి శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న పల్స్ పోలియో కార్యక్రమం

### 5 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి: డీఎంహెచ్ఓ డా. బి. సాంబశివరావు

**వరంగల్, 26 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



దేశవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. బి. సాంబశివరావు తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న 75,621 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు 456 పోలియో బూత్‌లు, 16 ట్రాన్సిట్ బూత్‌లు (బస్, రైల్వే స్టేషన్లు), 21 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమం పకడ్బందీగా అమలు జరిగేలా 46 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 89 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న 3,740 మంది చిన్నారులకు మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. జిల్లాలో కార్యక్రమాన్ని తాను స్వయంగా, మరో ఆరుగురు ప్రోగ్రాం అధికారులతో కలిసి నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో నర్సింగ్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు, వాలంటీర్లు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేస్తామని డీఎంహెచ్ఓ తెలిపారు. ఆదివారం సమీపంలోని పోలియో బూత్‌కు ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను తప్పనిసరిగా తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణాల్లో ఉన్నవారు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ పోలియో బూత్‌లలో కూడా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవచ్చని సూచించారు.

## 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ సాధనే లక్ష్యం

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

అమరావతి :వచ్చే 2047 నాటికి మాదక ద్రవ్య రహిత భారత్ (డ్రగ్స్ ఫ్రీ భారత్)సాధనే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు నిచ్చారు.శుక్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,పోలీసు ఉన్నతాధికారులు,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర విభాగాల అధికారులతో నార్కో కోఆర్డినేషన్ పై వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు 2047 నాటికి డ్రగ్స్ రహిత భారత్ సాధనే లక్ష్యంగా పని చేయాలని ఇందుకు సాంకేతికత సాయంతో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రాలకు సూచించారు.ముఖ్యంగా మాదక ద్రవ్యాలు సరఫరా,విక్రయం చేసే వారిపై కఠినంగా మరియు జీరో టోలరెన్స్ గా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించిన హాట్ స్పాట్లను గుర్తించి కట్టుదిట్టమైన నిఘా ఉంచి కింగ్ పిన్ లను పెట్టుకోవడంతో పాటు వారికి సకాలంలో శిక్షపడేలా చూడాలన్నారు.ప్రత్యేక రోడ్డు మ్యాప్ ను రూపొందించుకోవడంతో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ ను మరింత పెంపొందించుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాలకు స్పష్టం చేశారు.అదే విధంగా మాదక ద్రవ్యాల సేవనం, సరఫరా, విక్రయాల వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని చెప్పారు.

## క్లినికల్ డేటాతో ఊపిరితిత్తుల వ్యాధుల గుర్తింపుపై పరిశోధనకు సిరికొండ శ్వేత కు డాక్టరేట్

**కేయూ క్యాంపస్, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పరిశోధకురాలు సిరికొండ శ్వేతకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రకటించింది "మెషిన్ లెర్నింగ్ అప్రోచ్ టు డిటెక్ట్ అండ్ కేటగరైజ్ లంగ్ డిసీజెస్ ఫ్రమ్ క్లినికల్ డేటా "అనే అంశంపై ఆమె సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథాన్ని పరిశీలించిన అనంతరం డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె. రాజేందర్ వెల్లడించారు. కాకతీయ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్. రమణ పర్యవేక్షణలో సిరికొండ శ్వేత తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. క్లినికల్ డేటా ఆధారంగా మెషిన్ లెర్నింగ్ సాంకేతికతను ఉపయోగించి ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించడం, వర్గీకరించడం వంటి అంశాలపై చేసిన ఈ పరిశోధన వైద్యరంగంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వినియోగానికి ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

## పాత్రికేయుడు బత్తుల సత్యంను పరామర్శించిన వేముల సదానందం నేత

**హన్మకొండ, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**



ఆంధ్రప్రభ దినపత్రిక పాత్రికేయుడు, పద్మశాలి వర్కింగ్ జర్నలిస్టుల పొదుపు సహాయక సహకార పరపతి సంఘం సభ్యుడు బత్తుల సత్యం ఇటీవల మైల్డ్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై స్థానిక రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పరపతి సంఘం కోశాధికారి వేముల సదానందం నేత శు క్రవారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి బత్తుల సత్యంను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన వేముల సదానందం నేత, ఎలాంటి అవసరం వచ్చినా సంఘం తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బత్తుల సత్యం త్వరగా కోలుకుని తిరిగి పాత్రికేయ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ట్రాఫిక్ నిర్వహణలో మరింత సమర్థత కనబర్చాలి: ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ






**వరంగల్, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసు రిజిస్టర్లు, సిబ్బంది హాజరు నమోదులు, స్టేషన్ పరిశుభ్రత, ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన పరికరాలు, పరిపాలనా వ్యవహారాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం సిబ్బందితో సమావేశమైన ఏసీపీ టి. సత్యనారాయణ నగరంలో ట్రాఫిక్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, పరిశుభ్రతను పాటించాలని, విధుల్లో క్రమశిక్షణతో వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కే. సుజాతతో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుడా ప్లాట్ల వేలంలో భారీ అవినీతి

**వేలాన్ని రద్దు చేసి సీబీఐతో విచారణ జరపాలి**
**దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ, 26జూన్ 2026 ( జై భీమ్ న్యూస్)**




కుడా ప్లాట్ల వేలంలో భారీ అవినీతి జరిగిందని, వెంటనే వేలాన్ని రద్దు చేసి సీబీఐ లేదా ప్రభుత్వంతో స్వతంత్ర విచారణ జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా అభివృద్ధిని విస్మరించి ప్రతిపక్షాలపై ఆరోపణలు, కేసులు, దాడులు, కూల్చివేతలు, బెదిరింపులకే పరిమితమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలును పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కుడా పేరిట అభివృద్ధికి బదులుగా అవినీతికి తెరలేపారని, ప్రపంచమంతా ఆన్‌లైన్ విధానంలో వేలాలు నిర్వహిస్తుంటే కుడా మాత్రం ఆఫ్‌లైన్‌లో నిర్వహించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి అవినీతికి సహకరించే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. యాదవ్ నగర్--రెడ్డిపురం మార్గంలోని చెరువును చట్టాలకు విరుద్ధంగా పూడ్చివేస్తున్నారని, దీంతో అక్కడి పక్షులు, జలచరాలు, ఇతర జీవుల మనుగడ ప్రమాదంలో పడిందన్నారు. పేదల ఇళ్లను కూల్చడం మానుకుని వారికి పట్టాలు ఇవ్వాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానిక అర్హులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 21న కుడా నిర్వహించిన ప్లాట్ల వేలంలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపించారు. బహిరంగ మార్కెట్‌లో గజం రూ.1.30 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు పలికే స్థలాన్ని కేవలం రూ.66 వేల నుంచి రూ.69 వేలకే విక్రయించారని పేర్కొన్నారు. కొందరు సిండికేట్‌గా ఏర్పడి ఉద్దేశపూర్వకంగా ధరలు పెరగకుండా చేసి ప్లాట్లను తక్కువ ధరకే సొంతం చేసుకున్నారని ఆరోపించారు. ఈ వేలం వల్ల కుడాకు సుమారు రూ.50 కోట్ల నష్టం జరిగిందని, చైర్మన్, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేలంలో కేవలం 11 నుంచి 13 మంది మాత్రమే పాల్గొనగా, మరికొందరిని పాల్గొనకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ వేలాన్ని వెంటనే రద్దు చేసి సీబీఐ లేదా ప్రభుత్వంతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. లేనిపక్షంలో దశలవారీ ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, మాజీ మైనార్టీ కమిషన్ సభ్యుడు దర్శన్ సింగ్, మాజీ కార్పొరేటర్లు సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కేయూలో కాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్.. హెట్రోలో 45 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. చిర్ర రాజు గౌడ్**

**వరంగల్, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**




నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా జరిగింది. ప్రముఖ ఔషధ తయారీ సంస్థ హెట్రో నిర్వహించిన నియామక ప్రక్రియలో 45 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన 75 మంది విద్యార్థులు పాల్గొనగా, ఇంటర్వ్యూలు, సాంకేతిక పరీక్షలు, ఎంపిక ప్రక్రియ అనంతరం 45 మందిని సంస్థ ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఎంపికైన అభ్యర్థులకు కేయూ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. చిర్ర రాజు గౌడ్, హెట్రో సంస్థ ప్రతినిధులతో కలిసి నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డా. చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే కేయూ ప్లేస్‌మెంట్ సెల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉద్యోగ అవకాశాలను పెంపొందించేందుకు ప్రముఖ సంస్థలతో సమన్వయం చేస్తూ తరచూ కాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని అందుబాటులోకి వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే శుక్రవారం ప్రముఖ రెజోనెన్స్ విద్యా సంస్థల కోసం కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ విభాగాల్లో 60 మంది జూనియర్ లెక్చరర్ల నియామకానికి కేయూ మ్యాథమెటిక్స్ విభాగం సెమినార్ హాల్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెట్రో హెచ్ఆర్ వేణు మాధవ్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్రతినిధులు రాకేష్, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో ఘనంగా అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ ర్యాలీ.. విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ

**డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్ - ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్**




**హసన్‌పర్తి, 26 జూన్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ చదువు, క్రీడలు, ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలని హసన్‌పర్తి పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో సుజాత విద్యానికేతన్ హైస్కూల్, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్, ఎస్ఐలు దేవేందర్, సుజిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, సరదా కోసం అలవాటు చేసుకునే వ్యసనాలు చివరకు కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తాయని హెచ్చరించారు. "సే నో టు డ్రగ్స్" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని, డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది హసన్‌పర్తి ప్రధాన వీధుల్లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. "డ్రగ్స్ రహిత తెలంగాణగా మన హసన్‌పర్తిని మార్చుకుందాం", "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి" వంటి నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో విద్యార్థులందరితో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం విద్య, క్రీడలు, మంచి విలువలతో ముందుకు సాగాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి పోలీసు సిబ్బంది, సుజాత విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# తిరుపతి పిసిబి అధికారి మునిప్రసాద్ ఇంట్లో ఎసిబి సోదాలు

**ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు**

**కర్నూలు,జూన్26(జై భీమ్ న్యూస్):**

నగరంలోని చాణక్యపురి కాలనీలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) జోనల్ అధికారి యుగంధర్ మునిప్రసాద్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. తిరుపతిలోని పీసీబీ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయనకు ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణలతో ఏసీబీ తనిఖీలు చేసింది. కర్నూలుతో పాటు తిరుపతి, హైదరాబాద్‌లో ఏకకాలంలో సోదాలు జరుగుతున్నాయి. ఈ దాడులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఏసీబీ డీఎస్పీ సోమన్న వెల్లడించారు. ఇప్పటి వరకు రూ.5.87 లక్షల నగదు, పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎస్బీఐ లాకర్, రెండు ఇళ్లు, భార్య పేరున 4 ఓపెన్ ఎ÷-లాట్లు, 17 తులాల బంగారం, 3 కిలోల వెండి ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆస్తుల విలువ రూ.4 కోట్లు ఉంటుందని ఏసీబీ అంచనా వేసింది. బహిరంగ మార్కెట్‌లో ఈ విలువ మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు తెలిపారు.

# నేడు కిట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం**




**హసన్ పర్తి , 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు హసన్పర్తి ఎర్రగట్టు గుట్ట లోని కిట్స్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. సాత్విక తెలిపారు. ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. పదో తరగతి నుంచి డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా తదితర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ జాబ్ మేళాకు అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, బయోడేటా (రెజ్యూమ్), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 88000 55555, 1800 123 9626 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.

# అజాంజాహి మిల్లు కార్మికుల అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

**వెంటనే విడుదల చేయాలి- పీడీఎస్‌యూ**

**వరంగల్, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**




అజాంజాహి మిల్లు భూముల సమస్యపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న 17 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేయడాన్ని పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తీవ్రంగా ఖండించారు. ఓల్డ్ సిటీ క్లబ్‌లో కుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అజాంజాహి మిల్లు భూముల వేలంపాటను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇప్పటికే 134 మంది కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లుగానే, మిగిలిన 318 మంది కార్మికులకు కూడా అజాంజాహి మిల్లు భూముల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. ఈ డిమాండ్లతో శాంతియుతంగా ధర్నా చేస్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మర్రి మహేష్ అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో యూనియన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్, ప్రధాన కార్యదర్శి బస్సుల హరినారాయణ, గంగుల దయాకర్, గద్దల సంజీవ్, పసుల దాసు, సింగిరెడ్డి యశోద, కుట్ల యాదగిరి, రాజు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారని తెలిపారు. మొత్తం 17 మంది కార్మికులను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది.

# హనుమకొండ రాజకీయాల్లో అసంతృప్తి..?

**కార్యకర్తల ఆవేదన, ప్రజాస్వామ్య విలువలపై ప్రశ్నలు**

**హనుమకొండ, 26 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**



హనుమకొండ త్రినగరాల్లో ప్రస్తుతం రాజకీయ పరిస్థితులపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు, సామాన్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సేవ చేయాల్సిన కొందరు నాయకులు రాజకీయాలను అడ్డుపెట్టుకొని ఆధిపత్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, దీంతో నిజాయితీగా పనిచేసే కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీలో చేరి లబ్ధి పొందిన కొందరు అవకాశవాద నాయకులు ప్రస్తుతం కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని సామాన్య ప్రజలపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ సిద్ధాంతాలు, విలువలు, ప్రజాసేవ అనే అంశాలను పక్కనబెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజకీయాల్లో కొనసాగుతున్న కొందరి కారణంగా అసలు కార్యకర్తలు పక్కకు నెట్టబడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ప్రత్యేకంగా పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన కార్యకర్తల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికీ వెళ్లి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పోలింగ్ బూత్‌ల వద్ద పని చేయడం, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తించిన కార్యకర్తలు అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు లేకుండా పోయిందనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జెండాను భుజాన వేసుకొని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యక్తిగత జీవితాలను సైతం త్యాగం చేసి పార్టీ కోసం పని చేసిన వారికి కనీస గౌరవం కూడా దక్కడం లేదని వారు చెబుతున్నారు. మరోవైపు, ఇతర పార్టీల నుంచి ఇటీవలే వచ్చిన నాయకులకు పదవులు, అవకాశాలు కల్పించడం వల్ల మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హనుమకొండ రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న ప్రశ్న ఇదే. "పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదా? చివరి నిమిషంలో చేరిన వారే నాయకులుగా ఎదగాలా?" అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదని కార్యకర్తలు అంటున్నారు.

**ఎమ్మెల్యే దృష్టికి చేరని కార్యకర్తల ఆవేదన..?**

హనుమకొండ రాజకీయ వర్గాల్లో మరో అంశం చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలపై స్పందించే స్వభావం కలిగిన ప్రజాప్రతినిధులకు వాస్తవ పరిస్థితులు పూర్తిస్థాయిలో చేరడం లేదని, వారి చుట్టూ ఉన్న కొందరు వ్యక్తుల కారణంగా కార్యకర్తలు, ప్రజల సమస్యలు గేటు దాటడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పలువురు కార్యకర్తల అభిప్రాయం ప్రకారం, ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతో ఉన్నప్పటికీ, ఆయన చుట్టూ ఏర్పడిన కొందరు వ్యక్తుల కారణంగా సాధారణ కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం కోల్పోతున్నారు. ప్రజాప్రతినిధిని కలవడానికి వచ్చిన వారిని వెనక్కి పంపడం, సమస్యలను పూర్తిస్థాయిలో ఆయన దృష్టికి తీసుకెళ్లకపోవడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత ప్రజాప్రతినిధుల స్పందన తెలియాల్సి ఉంది.

**పార్టీ అంతర్గత వ్యవహారాలు బయటకు..?**

స్థానిక రాజకీయాల్లో మరో చర్చ ఏమిటంటే, పార్టీలోని అంతర్గత విషయాలు బయటకు వెళు తున్నాయనే అనుమానాలు. పార్టీ వ్యూహాలు, సమావేశాల సమాచారం, రాజకీయ కదలికలు ప్రత్యర్థి పార్టీలకు చేరుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తులను దగ్గర పెట్టుకోవడం ఏ రాజకీయ పార్టీకి అయినా ప్రమాదకరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్**

నగరంలో గంజాయి, డ్రగ్స్ వంటి అక్రమ కార్యకలాపాలు పెరుగుతున్నాయనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. యువత భవిష్యత్తును దెబ్బతీసే ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే భూ వ్యవహారాలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివాదాస్పద అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు.


**నాయకత్వం నేరుగా ప్రజల్లోకి రావాలి**

ప్రజాప్రతినిధులు మధ్యవర్తుల సమాచారంపై మాత్రమే ఆధారపడకుండా నేరుగా కార్యకర్తలు, ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థాయి కార్యకర్త నుంచి సామాన్య పౌరుడి వరకు ప్రతి ఒక్కరికీ తన సమస్యను నేరుగా చెప్పుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. హనుమకొండ ప్రజలు కోరుకుంటున్నది ఒక్కటే. ప్రజాస్వామ్యంలో కార్యకర్తలకు గౌరవం ఉండాలి. ప్రజల సమస్యలు నేరుగా నాయకుల దృష్టికి వెళ్లేలా వ్యవస్థ ఉండాలి. రాజకీయాలు సేవకు మార్గం కావాలి కానీ భయపెట్టడానికి, ఆధిపత్యం చెలాయించడానికి వేదిక కాకూడదు. పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కనపెట్టి అవకాశవాదులను ప్రోత్సహించడం దీర్ఘకాలంలో ఏ రాజకీయ పార్టీకి కూడా మేలు చేయదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజలతో కలిసి నడిచే నాయకత్వం, నిజాయితీతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత – ఇవే నేడు హనుమకొండ ప్రజలు కోరుతున్న ప్రధాన అంశాలుగా చర్చ జరుగుతోంది.

# నాయకుడి ముసుగులు మోడీ వైఖరి"

**ప్రారంభం: నాయకత్వం అనుకరణ కాదు**

**జై భీమ్ ఎడిటోరియల్ న్యూస్:**




నాయకత్వం అనేది కేవలం పదవిని పొందడమే కాదు, అది ఒక జవాబుదారీ. దేశాన్ని ముందుకు నడిపించే దృక్పథం, ప్రజల హృదయాలలో నమ్మకం నింపే సద్భావం, సమస్యలను పరిష్కరించే తెలివి ఉ ఇవన్నీ ఒక నాయకుడి నిజమైన అస్త్రాలు. కానీ నేటి రాజకీయాల్లో మనం చూసేది వేరే చిత్రమే. ఒకవైపు మహానాయకులుగా గుర్తింపు పొందిన నేతల గుణాలను అనుకరించాలనుకునే ప్రయత్నం, మరోవైపు ఆ లక్షణాలు నిజంగా తనలో లేనివాడిగా మిగిలిపోవడం. ఈ వ్యతిరేకతే నేటి నాయకత్వంపై ప్రజలలో అనుమానం, అసంతృప్తి పెంచుతోంది.

**మహానాయకుల ప్రతిరూపమా? లేక ముసుగా?**

జవహర్‌లాల్ నెహ్రూ లాగా దేశానికి దూరదృష్టి గల నాయకుడిగా కనిపించాలనే ఆశ ఉండొచ్చు. కానీ నెహ్రూ సైన్స్, టెక్నాలజీ, విద్యా రంగాలపై పెట్టిన ప్రాధాన్యతను మోడీ జీ కొనసాగించలేకపోయారు. నిడిజిటల్ ఇండియా" అన్న నినాదం వినిపించినా, అసలు పునాది అయిన శాస్త్రీయ దృక్పథం, మానవవాద ఆలోచన నేటి పాలనలో గోచరించదు. లాల్ బహదూర్ శాస్త్రి లాంటి సాదాసీదా, నిజాయితీ గల వ్యక్తిత్వాన్ని అనుకరించాలనిపించినా, ఆ నిజమైన సరళత, స్వచ్ఛమైన హృదయం లోపించిపోతుంది. శాస్త్రి నిజై జవాన్ ఉ జై కిసాన్" అన్న నినాదంతో రైతు, సైనికుడిని సమానంగా నిలబెట్టారు. కానీ నేటి రైతు ఆందోళనలు ఎవరూ మరచిపోలేదు. ఇందిరా గాంధీ లాంటి ఐరన్ లేడీ ఇమేజ్ కావాలనిపించినా, అణచివేత, కఠినమైన నిర్ణయాల వెనుక ఉండే బాధ్యత, ధైర్యం మాత్రం కనిపించదు. అధికారాన్ని కాపాడుకునేందుకు చేసిన కఠిన చర్యలకన్నా, ప్రజల కోసం చేసిన త్యాగం గుర్తింపు తెస్తుంది. రాజీవ్ గాంధీ లాగా ఆధునిక భారతానికి విజన్ కలిగిన నాయకుడి స్థానంలో నిలబడాలనుకున్నా, ఆయన లాంటి టెక్నాలజీ దూరదృష్టి, భవిష్యత్‌ను ముందుగానే చూచే కళ్ళు మోడీ జీకి లేవు. ని5 ట్రిలియన్ ఎకానమీ" అన్న నినాదం మాటల్లోనే మిగిలిపోయింది. పీవీ నరసింహారావు లాంటి తెలివితేటలు, కఠిన సమయాల్లో దేశానికి ఆర్థిక సంస్కరణలు అందించే దూరదృష్టి లేకుండా, కేవలం ప్రదర్శనలతో ప్రజల దృష్టిని ఆకర్షించడం తప్ప మరేదీ జరగలేదు. డాక్టర్ మన్మోహన్ సింగ్ లాంటి పాండిత్యం, చదువుతో కూడిన తెలివితేటలు లేకపోయినా, మోడీ జీని భక్తుల వర్గం నివిశ్వగురు"గా కీర్తించడం రాజకీయ నాటకంగా మారింది. అటల్ బిహారీ వాజ్‌పేయి లాంటి వాక్చాతుర్యం, కవిత్వ సౌందర్యం లేకపోయినా, భజన బృందాల కీర్తనలతో తనకంటూ ఒక ఇమేజ్ కట్టబెట్టించుకుంటున్నారు.

**ప్రచారం వర్సెస వాస్తవం**

నాయకత్వం అన్నది ప్రచారంతో నిలబడదు. కానీ మోడీ యుగం మాత్రం ప్రచారమే ప్రధాన ఆయుధంగా మారింది. సోషల్ మీడియా సైన్యం, జయజయధ్వానాలతో నివిశ్వగురు భారత్" అనే భావనను నాటుతున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే --- నిరుద్యోగం పెరిగిపోతోంది, విద్యా రంగం వెనుకబడుతోంది, ఆరోగ్య రంగంలో అసమానతలు పెరుగుతున్నాయి. గుజరాత్ మారణహోమం అనే మచ్చ ఎప్పటికీ చెరగదు. ఒక నాయకుడు ప్రజలను కలుపుకోవాల్సినప్పుడు, విభజనల ద్వారా లాభం పొందే ప్రయత్నం చేశాడనే ముద్ర చరిత్రలో మిగిలిపోతుంది. అంతర్జాతీయ వేదికలపై నిగ్లోబల్ లీడర్"గా కనిపించినా, దేశీయంగా అల్లర్లు, అసమానతలు పెరిగిపోతున్నాయన్నది వాస్తవం.

**మోడీ ‹జౖె వారసత్వం ఉ ప్రశ్నార్థకం**

మోడీ జీ అనేక విధాలుగా నిమహానాయకుల ముసుగు" ధరించి, వారిని అనుకరించాలనుకున్నా, ఆ ముసుగుల వెనుక ఖాళీ మాత్రమే కనిపిస్తోంది. నెహ్రూ లాంటి జ్ఞానం లేదు. శాస్త్రి లాంటి సింప్లిసిటీ లేదు. ఇందిరా లాంటి ధైర్యం లేదు. రాజీవ్ గాంధీ లాంటి విజన్ లేదు. నరసింహారావు లాంటి తెలివి లేదు. మన్మోహన్ సింగ్ లాంటి పాండిత్యం లేదు. వాజ్‌పేయి లాంటి వాక్చాతుర్యం లేదు. అయినా, భజన బృందాల జయజయధ్వానాలతో నివిశ్వగురు"గా ప్రచారం సాగుతోంది.

**ముగింపు: చరిత్ర తీర్పు**

ప్రజలు కొంతకాలం మోసపోవచ్చు, కానీ చరిత్ర ఎప్పటికీ మోసపోదు. మోడీ జీని భక్తులు ఎంతగా కీర్తించినా, ఆయనను గుర్తుంచేది గుజరాత్ మారణహోమం, ప్రజల మధ్య విభజన విత్తిన నాయకుడు అన్న ముద్రే. దేశానికి అవసరం నెహ్రూ లాంటి విజన్, శాస్త్రి లాంటి నిజాయితీ, నరసింహారావు లాంటి తెలివి, మన్మోహన్ సింగ్ లాంటి జ్ఞానం, వాజ్‌పేయి లాంటి వాక్చాతుర్యం. కానీ ముసుగులు ధరించడం కాదు, ఆ విలువలను ఆచరించడం మాత్రమే ప్రజల మనసుల్లో నిజమైన నాయకుడిగా నిలబెడుతుంది. చివరికి ప్రచారం మిగిలిపోదు, కేవలం సత్యమే నిలుస్తుంది.

# తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిందే

## లేకుంటే మరో ముల్కీ ఉద్యమం తప్పదు

## మాజీ ఉద్యోగ సంఘాల నేత దేవీప్రసాద్ హెచ్చరిక

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని బిఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్ అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మరోసారి ముల్కీ ఉద్యమం వచ్చే అవకాశముందని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత భుజంగ రావు , టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ , బీసీ కమిషన్ మాజీ సభ్యురాలు ఉపేంద్ర చారితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ కొత్తకొత్త నిబంధనలు తీసుకు రావడం వల్ల తెలంగాణ యువతకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 3 యేండ్లు తెలంగాణ రాష్ట్రంలో బీటెక్ ః బిఇఠ చదివితే స్థానికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణలో బీటె క్పూర్తి చేసిన ఇతర రాష్ట్రాల వారు మొత్తం స్థానికులుగానే భావించాల్సి వస్తుందని వెల్లడించారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన పల్లా నిషాంత్ కేసు తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుందన్నారు. తీర్పు ఇచ్చిన జడ్జిని తప్పు పట్టడం లేదని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన వాదనలు వినిపించడంలో విఫలం చెందడం వల్లే సమస్య వస్తుందని వివరించారు. సాంకేతక సమస్యలతో ఆదిలాబాద్ కొమరం భీం జిల్లా లాంటి ప్రాంతాల నిరుద్యోగులు ఉద్యోగాలు పొందలేక పోయారని వెల్లడించారు. ఈ అంశాలను గమనించి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా కేసీఆర్ కృషి చేశారని , 1 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు తెలంగాణలో చదువుకున్న వారిని స్థానికులుగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లో చదివితే స్థానికులుగా గుర్తించడం లేదని పేర్కొన్నారు. స్థానిక అంశం తెలంగాణలో మళ్లీ అలజడులు జరిగేలా ఉందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన రీతిలో కౌంటర్ దాఖలు చేయలేదని, జీఏడీ అధికారులు, చీఫ్ సెక్రటరీ సమావేశం నిర్వహించి దీని పై న్యాయ పోరాటం చేయాలని సూచించారు. లేకపోతే ముల్కీ రూల్ ఉద్యమం మళ్లీ వచ్చే అవకాశం ఉందని జోయం చెప్పారు. తెలంగాణ ఉద్యోగులకు బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బీమా పథక సదుపాయం ఇప్పటికే ఉందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని ఎంతో ఆశతో ఎదురుచూశారని, సీఎం వారిని నిరాశపరిచారని తెలిపారు. ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, సీపీఎస్ గురించి మాట్లాడనే లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా ఉంటుందా , కనుమరుగు అవుతుందో అనుమానం కలుగుతుందని బీఆర్ఎస్ నాయకుడు భుజంగ రావు తెలిపారు. నాడు కేసీఆర్ విద్యా అవకాశాలు మెరుగు పరురగా రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.

# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

**ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి**

**ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు**

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# సర్ కార్యక్రమానికి అంతా సహకరించాలి

**బాన్స్‌వాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి వినతి**

**నిజామాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ పక్కగా నిర్వహించాలని, ప్రతీ ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని సహకరించాలని బాన్స్‌వాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి కోరారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో కొనసాగుతున్నసర్ సర్వేను ఆయన ఆకస్మికంగా సందర్శించి బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు. ఎన్యుమరేషన్ ఫాంలలో తప్పు లు లేకుండా జాగ్రత్తగా చూడాలన్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటింటా సర్వే వచ్చే నెల 24 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎవరూ కూడా ఆందోళన చెందద్దని సూచించారు. ఓటర్ల వివరాల నమోదు ఆ÷-లనైన్లో అఎ÷-లోడ్ అంశంపై బీఎల్‌ఓలకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కోటగిరి, పోతంగల్ తహసీల్దార్లు గంగాధర్, సందీప్, ఆర్ఐ సునీల్ రెడ్డి, ఐకేపీ సీసీ సాయి బాబా, స్థానిక సర్పంచులు, బీఎల్‌వోలు ఉన్నారు.

# ఆర్ఎస్‌పి హత్యకు కుట్ర

## భద్రత తగ్గించడంపై శ్రీనివాస్ గౌడ్ ఆందోళన

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్) :**

బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు హత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపన్నుతన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవీణ్‌కుమార్ భద్రతను కుదించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవీణ్‌కు భద్రత తొలగించాలని ఇంటెలిజెన్స్ నివేదిక ఇచ్చిందా.. ఇస్తే ఆ నివేదికను బయట పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కాగా, ఇటీవల కాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ముందుంటున్నాడు. ముఖ్యంగా బండీ భగీరథ్ పోక్స్ కేసులో చురగ్గా పని చేశాడు. ఆయన మాజీ ఐపీఎస్ అధికారి కావడంతో చట్టం లోని లోటుపాట్లపై అవగాహన ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వ చట్ట వ్యతిరేక విధానాలపై గళం విప్పుతున్నా డు. ఈ క్రమంలో ప్రభుత్వం కావాలనే ఆయన భద్రతను కుదించింది అనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

# తిరుపతికి 2 బుల్లెట్ ట్రైన్స్!!

**హైదరాబాద్-చెన్నైమార్గం గుండా తిరుపతి ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదన**
**ప్రతిపాదనకు లభించిన ప్రాథమిక అంగీకారం**
**త్వరలోనే కార్యరూపం దాల్చనున్న ప్రాజెక్టు**

**తిరుపతి, జూన్26(జై భీమ్ న్యూస్):**

దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా మారనుంది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను రాజధాని అమరావతి మీదుగా నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్) సానుకూలంగా స్పందించింది. అదే సమయంలో చెన్నై-బెంగళూరు కారిడార్‌లోని చిత్తూరును, హైదరాబాద్-చెన్నై మార్గంలోని తిరుపతితో అనుసంధానించే ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదనకు సైతం ప్రాథమిక అంగీకారం లభించింది. ఈ కీలక నిర్ణయంతో దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలన్నీ ఒకే నెట్‌వర్క్‌తో అనుసంధానమయ్యే అద్భుత అవకాశం ఏర్పడింది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్ మొత్తం 760.09 కిలోమీటర్ల మేర మూడు రాష్ట్రాల మీదుగా విస్తరించనుంది. ఇందులో తెలంగాణలో 180.32 కిలోమీటర్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా 518.54 కిలోమీటర్ల మేర మార్గం ఉండనుంది. తమిళనాడులో 61.23 కిలోమీటర్ల మేర ఈ మార్గం సాగుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 18 స్టేషన్లను ప్రతిపాదించారు. తెలంగాణలో హైదరాబాద్, శంషాబాద్ సహా ఆరు స్టేషన్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాలతో కలిపి తొమ్మిది స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చిత్తూరు-తిరుపతి మధ్య సుమారు 65 కిలోమీటర్ల పొడవున ప్రత్యేక హైస్పీడ్ లింక్ కారిడార్ ఏర్పాటును ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. దీనికోసం తుది స్థల నిర్ధారణ సర్వే, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి సంస్థ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నివేదిక సిద్ధమైన వెంటనే కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు పంపి తుది ఆమోదం తీసుకోనున్నారు. ఈ లింక్ కారిడార్ అందుబాటులోకి వస్తే, బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతి వరకు నేరుగా బుల్లెట్ రైలులో ప్రయాణించే వెసులుబాటు కలుగుతుంది.మరోవైపు 306 కిలోమీటర్ల పొడవైన చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌లో చిత్తూరు ప్రధాన స్టేషన్‌గా నిలవనుంది. ఇందులో తమిళనాడులో 133 కిలోమీటర్లు, కర్ణాటకలో 101 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 72 కిలోమీటర్ల మార్గం ఉండనుంది. మూడు రాష్ట్రాల్లో కలిపి మొత్తం ఏడు స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ నెట్‌వర్క్ పూర్తయితే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఊహించని రీతిలో భారీ ఊతం లభిస్తుంది. ముఖ్యంగా తిరుమల పుణ్యక్షేత్రానికి వచ్చే లక్షలాది భక్తులకు అత్యంత వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారత హైస్పీడ్ రైలు వ్యవస్థకు కేంద్ర బిందువుగా మారుతోంది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అమరావతి నగరాలను ఒకే నెట్‌వర్క్‌లో అనుసంధానం చేయడం ద్వారా భారీగా పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉంది. పరిశ్రమలు విస్తరించడం, ఉపాధి అవకాశాలు పెరగడం వంటి సానుకూల ఫలితాలు రాష్ట్రానికి దక్కనున్నాయి. ప్రస్తుతం సర్వేలు, డీపీఆర్ తయారీ ప్రక్రియలను వేగవంతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులను ఆదేశించడంతో ఈ కలల ప్రాజెక్టు త్వరలోనే కార్యరూపం దాల్చనుంది. ఈ ప్రాజెక్టు అమలుతో రవాణా సమయం భారీగా తగ్గడమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న ఈ హైస్పీడ్ మార్గాలు దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. పర్యాటక రంగానికి కూడా ఈ బుల్లెట్ రైళ్లు కొత్త ఊపిరిని పోయనున్నాయి. ఏపీ కేంద్రంగా సాగే ఈ అభివృద్ధి ప్రయాణం రాబోయే కాలంలో అనేక మైలురాళ్లను అధిగమించనుంది. ప్రస్తుతం అధికారులు సర్వే పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. భూసేకరణ, సాంకేతిక అనుమతుల విషయంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం నిధులను కూడా దశలవారీగా విడుదల చేసేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. బుల్లెట్ రైలు రాకతో ఏపీ మౌలిక వసతులు ప్రపంచ స్థాయికి చేరుకోవడమే కాకుండా, దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు మార్గం సుగమం కానుంది.




# అమరావతిలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్

**డ్రోన్ కార్పొరేషన్, ఎయిర్?బౌండ్ సంస్థతో ఒప్పందం**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**
**డ్రోన్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త అవకాశాలు**

**న్యూఢిల్లీ,జూన్26(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుతం డ్రోన్ సేవలు అత్యంత వేగంగా విస్తరిస్తున్నాయి. వ్యవసాయం, వైద్యం, ఈ-కామర్స్, డెలివరీలు, శాంతిభద్రత పరిరక్షణలో వీటిని విస్తృతంగా వాడుతున్నారు. తాజాగా రాజధాని అమరావతిలో డ్రోన్ డెలివరీ నెట్?వర్క్?ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాజధాని ప్రాంతమైన అమరావతి అంతటా డ్రోన్ డెలివరీ నెట్?వర్క్?ను అభివృద్ధి చేసున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్, ఎయిర్?బౌండ్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం దిల్లీలోని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ గీతాంజలి శర్మ, ఎయిర్?బౌండ్ వ్యవస్థాపకుడు నమన్ పుష్ప్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అమరావతి, విజయవాడ, గుంటూరులను కలుపుతూ డ్రోన్ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. ఇందుకుగానూ ఎయిర్‌బౌండ్ సంస్థ లాజిస్టిక్స్, ఈ-కామర్స్, హెల్త్‌కేర్ రంగాల్లోని భాగస్వాములతో కలిసి పనిచేయనుంది. వచ్చే ఏడాది రోజుకు 10 వేల డ్రోన్ ఫ్లైట్స్ నిర్వహించే లక్ష్యంతో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ పని చేస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ స్వదేశీ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుని, అతిపెద్ద డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నామని తెలిపారు. దీని వల్ల కనెక్టివిటీతో పాటు ఉద్యోగాలను కల్పించవచ్చని ఆంధ్రప్రదేశ్ నిరూపించనుందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఎయిర్‌బౌండ్ సంస్థ ఒక కొత్త డెలివరీ విధానాన్ని ఆరంభించడమే కాకుండా, కొత్త లాజిస్టిక్స్ వ్యవస్థకు పునాది వేస్తోందని పేర్కొన్నారు.అమరావతి రాజధాని ప్రాంతంలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు ఏపీ డ్రోన్ కార్పొరేషన్, ఎయిర్?బౌండ్? మధ్య జరిగిన అవగాహన ఒప్పంద సంతకం కార్యక్రమాన్ని వీక్షించడం సంతోషంగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ 'డిజిటల్ ఇండియా' దార్శనికత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికత ఆధారిత పాలన స్ఫూర్తితో, ఏపీ డ్రోన్ ఆవిష్కరణల రంగంలో సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటోంది" అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఎయిర్‌బౌండ్ వ్యవస్థాపకుడు, సీఈవో నమన్ పుష్ప్ మాట్లాడుతూ డ్రోన్ డెలివరీ వస్తు రవాణా వ్యవస్థ స్వరూపాన్నే మారుస్తుందని తెలిపారు. 20 టన్నుల ట్రక్ సామర్థ్యంతో డ్రోన్లు ఒక్కో ప్యాకేజీని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సులభంగా చేరవేసే నెట్‌వర్క్‌ను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

# కొత్త హంగులతో భోగాపురం విమానాశ్రయం

**జూలై 5న ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం!**
**8నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం!!**
**ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ**

**భోగాపురం, జూన్26(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, నవ్యాంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తుది అధికారిక షెడ్యూల్ ఆమోదం కోసం రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రస్తుతం వేచి చూస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం ఐఎన్ఎస్ డేగా నేవీ రక్షణ పరిధిలో ఉండటం వల్ల అంతర్జాతీయ సర్వీసులకు, రాత్రి వేళల్లో విమానాల రాకపోకలకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా జీఎమ్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. అత్యాధునిక రన్‌వే, అంతర్జాతీయ కార్గో టెర్మినల్, ఏకకాలంలో పదుల సంఖ్యలో విమానాలు పార్క్ చేసే ఏప్రాన్ సౌకర్యాలతో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ రూపుదిద్దుకుంది. ఇది అందుబాటులోకి వస్తే ప్రపంచ దేశాల నుండి నేరుగా విశాఖకు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి.భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకలకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక వృద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న ఫార్మా హబ్‌లు, ఐటీ కారిడార్లు, అక్వా రంగానికి ఈ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కార్గో సేవలు విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఇక్కడి ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలవుతుంది. దీనివల్ల వందలాది గ్లోబల్ కంపెనీలు ఉత్తరాంధ్ర వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, తద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సిక్స్ లేన్ బీచ్ కారిడార్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేసింది. ఈ కనెక్టివిటీ వల్ల భోగాపురం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. అలాగే రుషికొండ, భీమిలి, తొట్లకొండ తీరప్రాంతాలు గ్లోబల్ టూరిజం స్పాట్స్‌గా మారబోతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులు నేరుగా ఇక్కడికి చేరుకునే వీలుండటంతో హోటల్, హాస్పిటాలిటీ రంగాలు ఊపందుకోనున్నాయి.గతంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం వేసిన చంద్రబాబు నాయుడు, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం పనులపై ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్మాణ సంస్థ జీఎమ్ఆర్‌పై ఒత్తిడి తెచ్చి పనులను పరుగులు పెట్టించారు. పౌర విమానయాన శాఖ నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, ట్రయల్ రన్స్‌ను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశారు. జూలై 5న ఈ మెగా ప్రాజెక్ట్‌ను ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించి, తమ ప్రభుత్వ డెవలప్‌మెంట్ విజన్‌ను దేశవ్యాప్తంగా చాటాలని కూటమి భావిస్తోంది. ఎయిర్‌పోర్ట్ రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ పనులు వంద శాతం పూర్తవడంతో పీఎమ్ఓ నుంచి క్లియరెన్స్ రాగానే అధికారికంగా ప్రారంభోత్సవ తేదీని ప్రకటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఖరారైతే.. అదే రోజు ఉత్తరాంధ్రలో మరికొన్ని కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ సిద్ధం చేస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం అనేది నవ్యాంధ్రప్రదేశ్ జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ఒక మైలురాయి కాబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదని సామాన్య ప్రజల భావన.

# సవాళ్లతో మరోసారి దద్దరిల్లిన తాడిపత్రి

**ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డి హౌస్ అరెస్టు!**

**తాడిపత్రి, జూన్26(జై భీమ్ న్యూస్) :**

అనంతపురం జిల్లా రాజకీయాల్లో తాడిపత్రి స్టైలే వేరు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య పొలిటికల్ హీట్ కాగుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి అలాంటి పరిస్థితి ఏర్పడింది. జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న రాజకీయాలకు వ్యతిరేకంగా తాడిపత్రి సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్నట్టు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటించారు. దీనికి వ్యతిరేకంగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఏకంగా వైసీపీ నేతల ఇంటి ముందే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఇలా ఇరు వర్గాల నుంచి వచ్చిన ప్రకటనతో తాడిపత్రిలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీగా మోహరించిన పోలీసులుల ఇరువురిని ఇంటి నుంచి బయట అడుగు పెట్టనీయకుండా కట్టడి చేశారు. అటు అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూడా కీలక నేతలను అడ్డుకున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే తాడిపత్రిలో మాత్రం రాజకీయం వేరుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఉద్రిక్తతలు, రాజకీయ సవాళ్లు సాగుతూనే ఉంటాయి. హింసాత్మక రాజకీయాలు చేస్తున్నారని పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య నిత్యం వివాదాల సుడులురేగుతూనే ఉంటాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఏర్పడింది. జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలకు వ్యతిరేకంగా దీక్ష చేపట్టారు పెద్దారెడ్డి. తాడిపత్రి నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో తన అనుచరులు, నేతలతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. దీనికి జిల్లా వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. భారీగా తరలివచ్చేందుకు ప్లాన్ చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి చేస్తున్న కార్యక్రమానికి కౌంటర్‌గా టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆందోళనలకు పిలుపునిచ్చారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు తాను నిరసన చేస్తున్నట్టు ప్రకటించారు. అధికారంలో ఉన్న తనతోపాటు టీడీపీ శ్రేణులను కేసులు పెట్టి హింసించిన వ్యక్తి ఇప్పుడు దీక్షలు చేయడాన్ని తప్పుపట్టారు జేసీ ప్రభాకర్ రెడ్డి. ఇలాంటి వ్యక్తులు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు. ఇలా రెండు వర్గాల పోటాపోటీ నిరసనలతో తాడిపత్రి రాజకీయం మరోసారి రాజుకుంది. ఓవైపు మొహ్రం, కీలక నేతలు ఈ మధ్య ఆ ప్రాంతాల్లో పర్యటించారు. పరిస్థితి సున్నితంగా ఉన్న టైంలో ఇరు నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో వాతావరణం మరింత హీట్ ఎక్కింది. అందుకే దీన్ని కట్టడి చేసేందుకు భారీ సంఖ్యలో పోలీసులు ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ప్రాంతం వారు తప్ప వేరే వారిని అటుగా రానివ్వలేదు. నిరసనలకు పిలుపునిచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి, పెద్దారెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. బయటకు రాకుండా అడ్డుకున్నారు. మరోవైపు పెద్దారెడ్డి పిలుపు మేరకు చలో తాడిపత్రి అంటూ కొందరు అనంతపురం జిల్లాలోని వైసీపీ నేతలు జెండాలు ఎత్తారు. వారిని కూడా పోలీసులు కట్టడి చేశారు. అనంతపురం అర్బన్, శింగనమల, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు చెందిన వారందర్నీ కంట్రోల్ చేశారు. చాలా మందిని ఇంటి నుంచి రాక ముందే నిర్బంధించారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నందున నేతలను తాడిపత్రిలోకి అనుమతించలేమని స్పష్టం చేశారు. అయితే పెద్దారెడ్డి మాత్రం తన ఇంటి ఆవరంలోనే బైఠాయించి నిరసన చేపట్టారు. పోలీసుల తీరుపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. దౌర్జన్యాలు చేస్తున్న జేసీ వర్గాలను కట్టడి చేయకుండా తమపై ప్రతాపం చూపించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని తాము శాంతియుతంగా దీక్షలు చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి**
**అందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి**
**క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలి**
**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన**

**అమరావతి, జూన్26(జై భీమ్ న్యూస్) :**

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారుల్ని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి భద్రత, దోమల నియంత్రణ చర్యలపై అధికారులతో చర్చించారు. ప్రజారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవటం ద్వారా దోమల వ్యాప్తిని కట్టడి చేయగలుగుతామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, రోజు వారీ చెత్త సేకరణ శాస్త్రీయపద్ధతిలో నిర్వహించాలని, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. "ఫ్రైడే -- డ్రైడే" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మురుగునీటి నిల్వలను తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులు, మైక్ అనౌన్స్?మెంట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఇచ్చే తాగునీటి నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ ఉండాలని పైపు లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.జారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలి. క్రమం తప్పకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలి, అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలి. ముఖ్యంగా వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవటం ద్వారా దోమల వ్యాప్తిని కట్టడి చేయాలి. శుభ్రత పాటించాలని సూచించారు.



# డ్రగ్స్ రహిత తెలంగాణ మా లక్ష్యం





### డ్రగ్స్‌పై పోరాటంలో ఈగిల్ ఫోర్స్ కృషి అసామాన్యం
### డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలి
### ఈగిల్ ఫోర్స్ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భట్టి

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

విలువైన జీవితాన్ని డ్రగ్స్ బారిన పడి నాశనం చేసుకోవద్దని విద్యార్థులు, యువతకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ మహమ్మారి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, అందరం కలిసికట్టుగా పోరాడినప్పుడే డ్రగ్స్ లేని సమాజాన్ని సాధించగలమని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రత్యేకంగా పనిచేస్తున్న ఈగల్ ఫోర్స్‌కు ఆర్థికంగా ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి సహకారాన్ని అందిస్తుందని భరోసా ఇచ్చారు. తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరుకునే తల్లిదండ్రుల ఆశ, రాష్ట్ర ప్రభుత్వ కల ఒక్కటేనని.. అది యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండటమేనని ఉద్ఘాటించారు. శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈగల్ ఫోర్స్ యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, సినీనటులు రామ్ పోతినేని, మీనాక్షి చౌదరి పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తారు. ఈ ప్రభుత్వం కూడా వారిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారు. తమ జీవితాలను రిస్క్‌లో పెట్టి డ్రగ్స్ ముఠాలను పట్టుకుంటున్నారు. డ్రగ్స్ కేసుల్లో దొరికితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు. ఈగల్ ఫోర్స్ సంపూర్ణంగా పనిచేసేలా అన్ని వసతులు కల్పించాం. డ్రగ్స్ కట్టడికి ఎలాంటి కఠిన నిర్ణయమైనా తీసుకుంటాం. తెలంగాణలో పుట్టిపెరగడం ఓ భరోసాగా భావించే పరిస్థితులు కల్పిస్తున్నాం. సమాజంలో పరివర్తన రాకుంటే ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం శూన్యం. సినీ నటులు ఇచ్చే సందేశం సమాజంలోకి బలంగా వెళ్తుందని భట్టి విక్రమార్క అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రాణాలకు తెగించి, నిరంతరం రిస్క్‌లో పనిచేస్తున్న పోలీస్ అధికారుల, సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే అలాంటి ఉద్యోగులకు ప్రత్యేక ఇన్సెంటివ్స్ అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని నమ్ముతూ, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక అవేర్‌నెస్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా విద్యావ్యవస్థ బలోపేతం, రాష్ట్ర రక్షణ విషయాలలో ప్రభుత్వం ఎంతో కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ రవాణా లేదా వినియోగంలో ఎంతటి పెద్దవారు, ఎంతటి ప్రభావశీలురు ఉన్నా సరే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని భట్టి విక్రమార్క తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చలనచిత్ర రంగానికి చెందిన హీరోలు, హీరోయిన్లు, ఇతర కళాకారులు డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని శిల్పకళా వేదిక నుంచి ఆయన విజ్ఞప్తి చేశారు. సినీ పరిశ్రమలో ఉన్నవారు కూడా సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరఫున కఠినమైన చట్టాలు చేస్తున్నప్పటికీ, ప్రజల్లో మార్పు రానంతవరకు ఆశించిన ఫలితాలు రావని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. దేశంలో వరకట్న నిషేధ చట్టం ఉన్నప్పటికీ, అది ఆశించిన స్థాయిలో అమలు కాకపోవడానికి సామాజిక మార్పు లోపించడమే కారణమని ఉదాహరించారు. డ్రగ్స్ నిర్మూలన వంటి కఠినమైన చట్టాలు వంద శాతం విజయవంతం కావాలంటే, చట్టాలతో పాటు సమాజంలో, ప్రజల ఆలోచనా విధానంలో స్పష్టమైన పరివర్తన రావాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమాలపై కన్నేయాలి

### ఫీజు రియంబర్స్‌మెంట్ సకాలంలో చెల్లించాల్సిందే
### కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

విద్యార్థుల నుండి భారీగా ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు వసూలు చేసే కాలేజీలు కనీస విద్యా ప్రమాణాలను , వసతులను ఖచ్చితంగా పాటించాలన్నారు. గతంలో విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికల ఆధారంగా, కనీస ప్రమాణాలు పాటించని ప్రైవేట్ కాలేజీలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలంటూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఆదేశాలపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి స్పందించారు. న్యాయస్థానం ఇచ్చిన ఈ ఆదేశాలను గౌరవించి, వాటిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ఫీజుల బకాయిల కారణంగా విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారి విద్యా సంవత్సరానికి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం విడుదల చేసే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సద్వినియోగం అయ్యేలా, అర్హులైన విద్యార్థులకు తగిన న్యాయం జరిగేలా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజయశాంతి కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరికీ మెరుగైన వసతులతో కూడిన, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు.

## లండన్‌లో కామారెడ్డి యువకుడి అనుమానాస్పద మృతి

### మరణవార్తతో కన్నీరుమున్నీరయిన తల్లిదండ్రులు

**కామారెడ్డి,జూన్26(జై భీమ్ న్యూస్):**

లండన్‌లో తెలంగాణకు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన సావుసాని శ్రీనాథ్ రెడ్డి (25) రెండు రోజుల క్రితం అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. ఉన్నత చదువుల కోసం శ్రీనాథ్ గతేడాదే లండన్‌కు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మధుసూదన్ రెడ్డి, మంజుల దంపతుల కుమారుడు శ్రీనాథ్ రెడ్డి లండన్‌లోని లీసెస్టర్ యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లిన శ్రీనాథ్.. రాత్రి అక్కడే నిద్రించాడు. తెల్లవారేసరికి విగతజీవిగా పడి ఉన్నట్లు స్నేహితులు అక్కడే ఉన్న శ్రీనాథ్ బంధువులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఈ మరణ వార్తతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన తమ కుమారుడు కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. శ్రీనాథ్ మృతదేహాన్ని సాధ్యమైనంత త్వరగా స్వగ్రామానికి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
### 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
### జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం

**హైదరాబాద్, జూన్26(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అభ్యర్థన మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆయన్ను కేంద్ర సర్వీసుల నుండి రిలీవ్ చేసి మాతృ కేడర్‌కు పంపిన మరుసటి రోజే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సంజయ్ జాజుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రంలోనూ అత్యంత సమర్థుడైన అధికారిగా పేరుంది. 1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. గతంలో ఉమ్మడి ఏపీలో ఐటీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పనిచేసినప్పుడు నేటికీ ప్రజలకు అందుబాటులో ఉన్న విప్లవాత్మక డిజిటల్ సేవలైన మీసేవ , మున్సిపల్ పరిధిలో సౌకర్యం ప్రాజెక్టులను డిజైన్ చేసి అమలు చేసిన ఘనత సాధించారు. అంతేకాకుండా, గతంలో ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, విభజన తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రతినిధిగా పలు హోదాల్లో సేవలందించి క్షేత్రస్థాయి పరిపాలనపై తిరుగులేని పట్టు సాధించారు.సంజయ్ జాజు గత 13 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్‌పై అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ , కేంద్ర సమాచార-ప్రసారాల శాఖ సెక్రటరీగా దేశ డిజిటల్, రక్షణ రంగాల విధాన నిర్ణయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు తిరిగి వచ్చే ముందు ఆయన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పనిచేయడం వల్ల దిల్లీ సర్కిళ్లలో గల ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న బలమైన నెట్‌వర్క్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడనుందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ తరుణంలో రేసులో జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి పలువురు సీనియర్ల పేర్లు వినిపించినప్పటికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాత్రం సంజయ్ జాజు వైపే మొగ్గు చూపారు. దీనికి ప్రధాన కారణం ఆయనకున్న క్లీన్ ఇమేజ్ , వివాదరహిత ట్రాక్ రికార్డ్. రాష్ట్రంలో గుణాత్మక మార్పులు, పాలనా సంస్కరణలు తేవాలని భావిస్తున్న రేవంత్ రెడ్డికి.. ఐటీ, డిజిటల్ పరిపాలనలో ఎక్స్‌పర్ట్ అయిన జాజు అయితేనే కరెక్ట్ అని భావించారు. అంతేకాకుండా, కేంద్ర నిధుల సాధనలోను, కేంద్ర-రాష్ట్రాల మధ్య పెండింగ్ జలవివాదాలు, విభజన సమస్యల పరిష్కారంలో జాజుకు దిల్లీలో ఉన్న సీనియారిటీ మరియు పట్టు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా మారుతుందని సీఎం గట్టిగా విశ్వసించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మాతృ రాష్ట్రానికి తిరిగి వస్తున్న సంజయ్ జాజుకు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించగానే పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. ఒకవైపు ఐటీ విజనరీగా, మరోవైపు కఠినమైన టాస్క్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న సంజయ్ జాజు.. రాబోయే రోజుల్లో తెలంగాణ బ్యూరోక్రసీని ఏ విధంగా లీడ్ చేస్తారనేది సచివాలయ ఉద్యోగ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

### ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు రాజీనామా !

**న్యూఢిల్లీ,జూన్26(జై భీమ్ న్యూస్) :**

సిట్ దర్యాప్తు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో అయోధ్య రామ మందిర కానుకల చోరీ కేసు మరింత ముదిరింది. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పుడు రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు. విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. నిందితులు ఎనిమిది మంది మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత కోర్టులో హాజరుపరుస్తారు. మొహర్రం కారణంగా ఈరోజు కోర్టులకు సెలవు. అందువల్ల, నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారు. డ్యూటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనగా, సాధారణ కోర్టు పనివేళల వెలుపల, సెలవు దినాల్లో లేదా వారాంతాల్లో, అరెస్టు, రిమాండ్ లేదా బెయిల్‌కు సంబంధించిన అత్యవసర న్యాయపరమైన విషయాలను విచారించడానికి నియమించిన న్యాయమూర్తి.రామ మందిర కానుకల దొంగతనం కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయిన అనంతరం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిందని ఆయన తెలిపారు. సిట్ వేగంగా దర్యాప్తు జరిపి తన నివేదికను సమర్పించగా, వెంటనే కేసులు నమోదు చేశారు. ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. అయోధ్య హిందూ విశ్వాసానికి ప్రతీక. విశ్వాసాన్ని దెబ్బతీయడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో కానుకల దొంగతనం జరిగింది. ఇది బహిర్గతమైన వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఆ సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందులో పలువురు గుర్తుతెలియని వ్యక్తులతోపాటు, ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా, శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, శ్రీరామ్ శంకర్ యాదవ్ అలియాస్ తిను పేర్లు చేర్చారు. గుర్తించని ఇతర వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్లు, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద అభియోగాలు మోపారు.ఎఫ్ఐఆర్ నమోదైన వారందరూ ఆలయంలోని విరాళాలు, నగదు నిర్వహణతో ఏదో ఒక విధంగా ఆలయం ట్రస్ట్‌తో సంబంధం కలిగి ఉన్నారని చెబుతున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి అయిన చంపత్ రాయ్‌కు తిన్ను యాదవ్ సహచరుడని చెబుతున్నారు. విరాళాల పెట్టె తాళాలు అతని వద్దే ఉన్నాయని విచారణలో వెల్లడైంది. అనుకల్ప్ మిశ్రా విరాళాలను లెక్కించేవాడు . లవ్‌కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రాకు బంధువని చెబుతున్నారు. మనీష్ యాదవ్, తిన్ను యాదవ్ మేనల్లుడు. సుభాష్ శ్రీవాస్తవ నగదు లెక్కించేవాడు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అవినాష్ శుక్లా కూడా పాలుపంచుకున్నాడు. కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా కూడా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు చాలావరకు కానుకల లెక్కింపు, నగదు నిర్వహణ ప్రక్రియలో పాలుపంచుకున్న ఉద్యోగులేనని అర్థమవుతోంది. ఇది, వీరు వ్యవస్థలోని కింది స్థాయి వ్యక్తులు మాత్రమేనా, లేక ఈ వ్యవస్థ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశాలు, రక్షణలో పనిచేస్తోందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.

## వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం!

### వెనిజులాలో శక్తివంతమైన భూకంపాలు
### రాజధాని కారకాస్‌లో భారీ విధ్వంసం
### కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ చర్యలు
### అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం

**కారకాస్, జూన్26(జై భీమ్ న్యూస్):**

లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు.రాజధాని కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలలో అనేక భవనాలు కూలిపోయినట్లు నివేదికలు వెలువడ్డాయి. సహాయక బృందాలు వెంటనే రెస్క్యూ, పునరావాస చర్యలను ప్రారంభించాయి. చకావో ప్రాంతం నుంచి కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీశారు.ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడినట్లు నిర్ధారించారు. పదిహేను మంది ఇంకా గల్లంతయ్యారు. స్థానిక అధికారులు సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అంతర్జాతీయ సహాయం కోరతామని అన్నారు.యుఎస్ జియోలాజికల్ సర్వే తన ప్రాథమిక అంచనాలో, విస్తృత ప్రాణనష్టం, అపారమైన విధ్వంసం సంభవించవచ్చని పేర్కొంది. మృతుల సంఖ్య లక్ష వరకు ఉండవచ్చని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే, మొత్తం మరణాలు, గాయపడిన వారి సంఖ్యను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు.ముందస్తు జాగ్రత్త చర్యగా మైకేటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. పలు పాఠశాలలను మూసివేశారు. అయితే, చమురు ఉత్పత్తికి గానీ, ఇంధన మౌలిక సదుపాయాలకు గానీ పెద్ద నష్టం జరిగినట్లు నిర్ధారణ కాలేదు.వెనిజులా కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే చోట ఉంది, అందువల్ల అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ఏడాదిలో ఒకసారైనా పెద్ద భూకంపం సంభవించే ప్రమాదం ఉంది.మార్చి 26, 1812న, కారకాస్, మెరిడాలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ సమయంలో వెనిజులా స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. ఖూ+టూ ప్రకారం, ఈ భూకంపంలో సుమారు 30 వేల మంది మరణించారు. దేశ చరిత్రలోనే అత్యంత వినాశకరమైన భూకంపంగా దీనిని పరిగణిస్తారు.1967 జూలై 29న కారకాస్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. దాదాపు 200 నుంచి 300 మంది మరణించారు. దీని తర్వాత, దేశంలో భవన నిర్మాణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.

# రణాబాలి షూటింగ్‌లో విజయ్ గొంతెమ్మ కోర్కెలు

### సోషల్ మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన నిర్మాత




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి కూడా స్పందించారు. షూటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# మా ఇంటి బంగారం కోసం సమంతను ఒప్పించా: రాజ్




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. విడుదలైన తొలి వారం రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత, దర్శకుడు రాజ్ నిడిమోరు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమంత వ్యక్తిగత జీవితం, కెరీర్, ఈ సినిమా ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి. మేము ఎన్నో హిందీ ప్రాజెక్టులు చేశాం. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'స్త్రీ' వంటి ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. కానీ 'మా ఇంటి బంగారం' ఇచ్చిన తృప్తి మాత్రం పూర్తిగా భిన్నం. ఈ సినిమా నాకు గుండెకు చాలా దగ్గరైంది. తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణ నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది' అని రాజ్ చెప్పారు. సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుకున్న రాజ్, ఒక ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు. ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై బయట ఎన్నో రకాల ప్రచారాలు జరిగాయి. ఆ సమయంలో ఆమె సినిమాలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉండేది. నిజానికి ఇక సినిమాలు చేయకూడదని కూడా అనుకుంది. అయితే కనీసం ఈ ఒక్క సినిమా అయినా చేయాలని నేనే బలవంతం చేసి ఒప్పించాను అని రాజ్ వెల్లడించారు.

# మరో మూడు నెలల్లో వారణాసి పూర్తి




## ముఖ్యమైన షూటింగ్ పూర్తచేశామన్న జక్కన్న

మహేశ్ బాబు, ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి' సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. ఈ చిత్ర షూటింగ్ మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా పూర్తిగా ముగియనుందని దర్శకుడు రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన 'ఆన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్'లో పాల్గొన్న ఆయన ఒక అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణతో పాటు వారణాసిలోని ముఖ్యమైన భాగాల షూటింగ్ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కేవలం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను మాత్రమే తెరకెక్కిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఐమాక్స్ ఫార్మాట్‌లో రూపొందించడంపై రాజమౌళి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కథ ఐమాక్స్ స్క్రీన్‌పై చూస్తేనే అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తాము ముందుగానే భావించామని, అయితే ఈ ఫార్మాట్ కోసం కథలో ఎలాంటి ప్రధాన మార్పులు చేయలేదని కేవలం సాంకేతిక పరమైన సర్దుబాట్లు మాత్రమే చేశామని తెలిపారు. సాధారణంగా మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్‌కు అలవాటు పడ్డాయని, అందువల్ల అటు ఐమాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' పద్ధతిని ఉపయోగించి దృశ్యాలను చిత్రీకరించినట్లు వివరించారు. దీనికోసం ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆ తర్వాత పని చాలా సులభంగా సాగిపోయిందని జక్కన్న చెప్పుకొచ్చారు. ఇక గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది.